


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 22 జనవరి 2026 పేజీలు 8





## సేవా కేంద్రాలా..
# లంచాల అడ్డాలా?



- ఏసీబీకి ఇప్పటికే పిర్యాదులా... ప్రజల్లో చర్చ..?
- ట్రాప్ ఆపరేషన్లు ఎప్పుడు... ప్రజల నిలదీత
- తిరువూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి అరాచకం...
- ఆకస్మిక తనిఖీలు ఎందుకు లేవు...?
- ప్రజల పన్నులతో జీతాలు - ప్రజలపై లంచాల భారం

2

## మరణంలో కూడా
# దాతృత్వం

వసంత రాయల కుటుంబం ఆదర్శం

ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలి

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**కృత్తివెన్ను జనవరి 21 మేజర్ న్యూస్ :** అవయవాల దానం చేసిన చందు వీర వెంకట వసంతరాయల కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. బుధవారం కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలంలోని పెద్ద చందాల గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, అవయవాలు దానం చేసిన చందు వీర వెంకట వసంత రాయలు స్వగృహాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వసంత రాయలు గత సంవత్సరం జూలై మాసం 28వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం దగ్గర దిగమర్రు గ్రామంలో రహదారి ప్రమాదానికి గురై గుంటూరులోని ఈస్టర్ రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆగస్టు 3 వ తేదీన మృతి చెందారు. దీంతో అతని కుటుంబ సభ్యులు అతని 6 అవయవాలను జీవనధార్ వెబ్సైట్ ద్వారా దానం చేశారు. 2

## వివక్ష లేని కులరహిత సమాజమే
# ఎస్సీ కమిషన్ లక్ష్యం



- అణగారిన కులాల గొంతుకగా ఎస్సీ కమిషన్ పనిచేయాలి
- దళితులు కూటమి ప్రభుత్వం అందించే అవకాశాన్ని అందిపుచ్చుకుని ఎదగాలి
- ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్

వివరాలు 2లో...

## గణతంత్రస్ఫూర్తితో వేడుకలకు
# సిద్ధంకండి



- ప్రగతి పథం, ప్రజలను చైత్యవంతులను చేసేలా శకటాల ప్రదర్శన
- గణతంత్ర దినోత్సవ వేడుకలపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

7లో

(మొదటిపేజీ తరువాయి)



## మరణంలో కూడా దాతృత్వం

(మొదటిపేజీ తరువాయి)



ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం సాయంత్రం వసంతరాయులు ఇంటికి వచ్చి అతని సతీమణి నాగ పుష్పవతి(45),కుమారుడు సీతారామరాజు (25),కుమార్తె జాహ్నవి (21) లను కలిసి వసంత రాయల చిత్రపటానికి పూలమాల వేసి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వసంత రాయలు కుటుంబ సభ్యులను ఓదార్చి, పిల్లలు ఏం చదువుకున్నారు, ఏం చేస్తున్నారు అని వివరాలు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పుట్టెడు దుఃఖం గుండెల్లో పెట్టుకొని అవయవాల దానానికి ముందుకు వచ్చిన వసంతరాయుల కుటుంబాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. అతని కుమార్తె జాహ్నవికి వినికిడి లోపంతో పాటు మాటలు రావని తెలుసుకున్నానని టీటీడీ శ్రవణం ప్రాజెక్టు ద్వారా సహాయం అందించాలని అధికారులకు సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఉపముఖ్యమంత్రి ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కళ్యాణ్ శివ శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడు, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, పెడన అవనిగడ్డ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, మండలి బుద్ధ ప్రసాద్, మచిలీపట్నం ఇన్చార్జ్ ఆర్డిఓ పోతురాజు, జెడ్పి సిఈఓ కన్నమ నాయుడు, డ్వామా పీడీ శివప్రసాద్, డీఎఫ్ఓ సునీత, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర్, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణ రావు, ఎన్ ఐ సి డి ఐ ఓ పని కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ,మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ తులసిరావు , తహసిల్దార్ శశి కుమార్, ఎంపీడీవో శ్రీనివాసరావు, స్థానిక నాయకులు బండ్రెడ్డి రామకృష్ణ, పంతం వెంకట గజేంద్రరావు, నర్సాపురం మాజీ ఎంపీపీ కనకరాజు, తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# సేవా కేంద్రాలా.. లంచాల అడ్డాలా?

**ఏసీబీకి ఇప్పటికే పిర్యాదులా... ప్రజల్లో చర్చ..?**

**ట్రాప్ ఆపరేషన్లు ఎప్పుడు... ప్రజల నిలదీత**

**తిరువూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి అరాచకం...**

**ఆకస్మిక తనిఖీలు ఎందుకు లేవు...?**

**ప్రజల పన్నులతో జీతాలు - ప్రజలపై లంచాల భారం**



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఏసీబీకి అలారం మోగించాల్సిన స్థాయిలో తిరువూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వ్యవస్థాగత అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సేవా వ్యవస్థపై నేరుగా ప్రశ్నలు ఎదురవుతున్నాయి, ప్రభుత్వ ఉద్యోగం అంటే ప్రజలకు సేవ చేయడం, ప్రజల పన్నులతో జీతాలు పొందుతూ చట్టబద్ధంగా విధులు నిర్వర్తించడం, కానీ... తిరువూరులో ఈ మూల సూత్రమే తలకిందులవుతోందా? ప్రజలకు సేవ చేయాల్సిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నేడు లంచాల వసూళ్ల కేంద్రంగా అక్రమ డీల్స్‌కు కేంద్రబిందువుగా... భయంతో ఫైళ్లు కదిలించే కార్యాలయంగా మారిపోయిందన్న ఆరోపణలు తీవ్రమవుతున్నాయి.

**వ్యవస్థాగత అవినీతి అనుమానాలు...ఏసీబీ దృష్టికి ఎందుకు వెళ్లాలి..?**

ఇది వ్యక్తిగత ఆరోపణల స్థాయిలో ఆగడం లేదు. ప్రజల్లో వినిపిస్తున్న వాదనలు చూస్తే... లంచాలు వ్యక్తిగతంగా కాకుండా వ్యవస్థాగతంగా ముందస్తు రేట్లు, "పై స్థాయి వరకు వాటాలు" అన్న వ్యాఖ్యలు ఇవి, "ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్" పరిధిలో తీవ్ర విచారణకు అర్హమైన అంశాలుగా మారుతున్నాయి...

**లంచం ఇవ్వకపోతే... అధికారిక అడ్డంకుల వర్షం**

తిరువూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫైల్ కదలాలంటే డబ్బులిస్తే దస్తావేజు లేకపోతే ఫైలు నిలిపివేత సాంకేతిక అభ్యంతరాల పేరిట తిరస్కరణ, అవసరం లేని రిజెక్షన్లు రోజుల తరబడి తిరగబెట్టే ధోరణి ఇవన్నీ లంచం కోసం ఒత్తిడి తెచ్చే విధానాలేనా అని ప్రశ్న...? ఇది ఆఫీసియల్ మిస్ కండక్ట్ కిందకు రాదా...?

**"రిజిస్ట్రేషన్ అంటేనే లంచం"**

ప్రజల్లో బలమైన భావన ప్రజల్లో నాటుకుపోయిన మాట. "రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంటే లంచం తప్పనిసరి" భూమి కొనుగోలు నుంచి గిఫ్ట్ డీడ్, పవర్ ఆఫ్ అటార్నీ, సెటిల్‌మెంట్ డీడ్ వరకు టేబుల్ కింద డీల్ లేకుండా ఒక్క ఫైలూ కదలదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఏసీబీ దృష్టిలో డిమాండ్ యాక్సెప్టెన్స్ ఆఫ్ బ్రైడ్ కింద విచారణకు అర్హమా... అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అక్రమ వసూళ్ల జాబితా ప్రజల్లో వినిపిస్తున్న అంశాలు**

ప్రజలు ఆనోటా ఈ నోటా చెబుతున్నట్టు భూమి రిజిస్ట్రేషన్, గిఫ్ట్ డీడ్ నమోదు, పవర్ ఆఫ్ అటార్నీ, సెటిల్‌మెంట్ డీడ్, దస్తావేజుల సవరణలు, రద్దు దస్తావేజులు, వివాహ ధృవీకరణ పత్రాల, అధికారిక ఫీజులు ఒకటైతే అక్రమ వసూళ్లు మరో దశగా మారాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**"పై అధికారుల ఆదేశాలే"**

అత్యంత ప్రమాదకర వ్యాఖ్యలు అక్రమ వసూళ్లపై ప్రశ్నిస్తే వినిపిస్తున్న మాటలు... "పై అధికారుల ఆదేశాలేడ" "పై స్థాయి వరకు వాటాలు వెళ్తాయి" ఇవి చట్టపరంగా తీవ్రమైన వ్యాఖ్యలుగా వినిపిస్తున్నాయి. ఆ శాఖ ఉన్నతాధికారుల ప్రతిష్టను దెబ్బతీసే మాటలు సమగ్ర అవినీతి నెట్‌వర్క్ అనుమానాలకు తావు ఇచ్చే వాదనలు ఏసీబీ విచారణ లేకుండా వదిలేయదగ్గ అంశాలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు?

**పై స్థాయి పేర్లతో తప్పుల కప్పివేత**

తమ అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు పై అధికారుల పేర్లు వినియోగించటం వలన ఆ శాఖ మొత్తం మీద అనుమానాల మబ్బు కమ్ముతుందు, ఇది ప్రజల్లో వ్యవస్థపై అవిశ్వాసంతో పాటు ఇది సీరియస్ అడ్మినిస్ట్రేటివ్ ఫెయిల్యూర్ కింద పరిగణించాలన్న డిమాండ్ ప్రజల్లో వినిపిస్తోంది.

**ఏసీబీకి ఇప్పటికే ఫిర్యాదులా?**

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం తిరువూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని అక్రమ వసూళ్లపై ఇప్పటికే ఏసీబీకి ఫిర్యాదులు చేరినట్టు ప్రచారం జరుగుతుంది, సంబంధిత అధికారుల కదలికలపై సమాచారం ఏసీబీ వద్ద ఉందన్న చర్చ తిరువూరులో జరుగుతుంది. దీనితో దొరికినవాళ్లే దొంగలా? మిగిలినవాళ్లు దొరలా? అన్న చర్చ ప్రజల్లో జోరందుకుంది.

**వివాహ ధృవీకరణ పత్రాలపై ప్రత్యేక ఆరోపణలు**

చట్టబద్ధంగా ఉచితంగా లేదా నిర్ణీత ఫీజుతో లభించాల్సిన వివాహ ధృవీకరణ పత్రాల విషయంలో అదనపు చెల్లింపులు, ఆలస్యం, భయం, పరోక్ష ఒత్తిళ్లు ఇవన్నీ పూర్తిస్థాయి విచారణకు అర్హమైన అంశాలుగా మారుతున్నాయి. సామాన్యుడి నిస్సహాయతే అవినీతికి ఆహారం, లంచం ఇవ్వకపోతే ఫైలు నిలిచిపోవడం రోజువారీ పనులు వదిలి తిరగడం చివరకు "ఇచ్చేద్దాం" అనుకోవడం ఇదే అవినీతి వ్యవస్థను బలపరుస్తోందన్న విమర్శలు బలంగా ఉన్నాయి. పర్యవేక్షణ వైఫల్యమా? చర్యల లోపమా? అని ప్రజలు నేరుగా ప్రశ్నిస్తున్నారు.

**శాఖా స్థాయి తనిఖీలు ఎక్కడ...?**

**ఆకస్మిక దాడులు ఎందుకు కనిపించడం లేదు...?**

ఇంత అవినీతి జరుగుతుందన్న విషయము బహిర్గతం అవుతున్న అవినీతి ఆరోపణల పై చర్యలు ఎప్పుడు తీసుకుంటారు అని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందనీ ఇలాంటి అక్రమ వసూళ్ల ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి అని ప్రజల్లో నానుడి, ఇట్టి చర్యలు బట్టి ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని క్షీణింపజేస్తున్నాయి. ప్రజల స్పష్టమైన మాట "మేము పన్నులు కడుతున్నది లంచాల కోసం కాదు న్యాయమైన సేవల కోసం అని ప్రజల స్పష్టమైన డిమాండ్ చేస్తున్నారు.

**ఏసీబీ విచారణ వెంటనే... ప్రజల డిమాండ్.....**

ఈ ఆరోపణలపై ఏసీబీ సమగ్ర విచారణ జరిపి ఆకస్మిక తనిఖీలు, ట్రాప్ ఆపరేషన్లు బాధ్యులపై కఠిన చర్యలు నిజాయితీ అధికారులకు రక్షణ కల్పించాలని ప్రజల్లో డిమాండ్ పెరుగుతోంది. ఇది కేవలం ఒక కార్యాలయంపై ఆరోపణ కాదు ఇది ప్రజా వ్యవస్థపై నమ్మకానికి సంబంధించిన ప్రశ్న అని అంటున్నారు.

**ఏసీబీ స్పందిస్తుందా?**

ఉన్నతాధికారులు విచారణకు ఆదేశిస్తారా? లేదా....? ప్రజలు ఇంకా లంచాల భారం మోసుకుంటూనే వేచి చూడాలా? ఇదే ఇప్పుడు తిరువూరు ప్రజల ముందున్న అత్యంత గంభీర ప్రశ్న....

# వివక్ష లేని కులరహిత సమాజమే ఎస్సీ కమిషన్ లక్ష్యం





**విజయవాడ, మేజర్ న్యూస్ :** షెడ్యూల్డ్ కులాల హక్కుల కోసం పనిచేస్తూనే, వివక్ష లేని కులరహిత సమాజమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ అన్నారు. స్థానిక జింఖానా గ్రౌండ్స్ లోని కందుకూరి కళ్యాణ మండపంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ సభ్యుల ప్రమాణ స్వీకారమహోత్సం బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సభ్యులు మేకల బిక్షం (బాబు), ఎస్టీ రామాంజినమ్మ, రావాడ సీతారామ్, పి.గౌతమ్ రాజ్, డాక్టర్ శ్రీపతి బాబుల చేత ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కే.ఎస్. జవహర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవిని స్వీకరించిన సభ్యులు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, అణగారిన కులాల గొంతుకగా ఎస్సీ కమిషన్ నిలవాలన్నారు. ఎస్సీ ల్లోని 59 కులాలకు పక్షపాత దోరణి లేకండా నిష్పక్షపాతంగా సేవలు అందించాలన్నారు. దళితుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి ఉన్నతికి పాటు పడటమే ఎస్సీ కమిషన్ లక్ష్యంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనపై ఉంచిన నమ్మకాన్ని అంతే బాధ్యతగా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా కమిషన్ పనిచేస్తుందని, బాధితులకు న్యాయం చేయటమే కమిషన్ లక్ష్యమన్నారు. కమిషన్ సభ్యులు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకుని వ్యవహరించాలని కోరారు. కుల అహంకారులు, రెండు గ్లాసుల విధానం పాటించే వారిపై అంకుశం ఎక్కుపెట్టాలని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యవస్థలో సమూల మార్పు కోసం ఎస్సీ కమిషన్ శ్రమిస్తుందని హామీ ఇచ్చారు. దళితులు రాజకీయంగా ఎదగాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. మాజీ మంత్రి, వినియోగదారుల రక్షణ మండలి ఛైర్ పర్సన్ పీతల సుజాత మాట్లాడుతూ దళితుల సమస్యల కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులు తమ కోసం కాకుండా సమాజంలోని అసమానతలను తొలగించడానికి పోరాడితే చరిత్రలో నిలిచిపోతారన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేయాలని పిలుపునిచ్చారు. శాసనసభ్యులు, టిటిడీ బోర్డు సభ్యులు ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ దళితులకు రక్షణ, ఆత్మగౌరవం, సంక్షేమం కూటమి పాలనలోనే దక్కాయన్నారు. ఎస్సీలకు న్యాయం జరిగేలా రక్షణ హక్కుల కోసం ఎస్సీ కమిషన్ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలతో పదవీబాధ్యతలు నిర్వహించే ఛైర్మన్ కేఎస్ జవహర్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా ఉండటం రాష్ట్రంలో ఎస్సీలకు రాజకీయాలకు అతీతంగా ఖచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. గత ఐదేళ్లలో ఎస్సీలపై అఘాయిత్యాలు, దాడులు పెరిగిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఎస్సీలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతుందని, వారి ఉజ్వల భవిష్యత్ కు పునాది వేస్తూ వారి ఉన్నతికి నిరంతరం పాటుపడుతుందన్నారు. పార్లమెంట్, శాసనసభ స్పీకర్ లుగా బాలయోగి, ప్రతిభా భారతి లను ఎన్నుకున్న చరిత్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. దళితుల హక్కుల కాపాడటంలో ఎస్సీ కమిషన్ సభ్యులు గురుతర బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు. పల్నాడు జిల్లా పిన్నెల్లిలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను పార్టీలకు చుట్టి రాజకీయం చేయాలని చూస్తున్న సంఘటనపై నిజ నిర్ధారణ కమిటీ వేయాలని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్ ను శాసనసభ్యులు కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులు మేకల భిక్షం (దాసు) మాట్లాడుతూ శక్తి వంచన లేకుండా పనిచేసి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ దళితులకు ఎవరికి అన్యాయం జరిగినా వారికి న్యాయం జరిగేలా నా వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎస్సీ కమిషన్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించిన సభ్యులను నాయకులు, అభిమానులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, దళిత కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బాధ్యతాయుత రోడ్డు ప్రయాణికులను సత్కరించేందుకు..

# మళ్లీ వచ్చిన జునో జనరల్ ఇన్సూరెన్స్ యొక్క 'టాకింగ్ జీబ్రా'





**గుంటూరు, జనవరి 21, మేజర్ న్యూస్ :** జునో జనరల్ ఇన్సూరెన్స్ (మునుపటి పేరు ఎడెల్వైస్ జనరల్ ఇన్సూరెన్స్), ఒక న్యూ-ఏజ్ డిజిటల్ ఇన్సూరర్, రోడ్ సేఫ్టీ మంత్‌లో భాగంగా 'టాకింగ్ జీబ్రా రిటర్న్స్' అనే అభివృద్ధి చెందిన రూపంలో తన ప్రసిద్ధ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించింది. ట్రాఫిక్ నియమాలను పాటించే ప్రయాణికులను గుర్తించి వారికి కృతజ్ఞతలు చెప్పే సానుకూల దృక్పథంతో ఈ ప్రచారం రూపుదిద్దుకుంది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన నగరాల్లోని అధిక రద్దీ గల ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద ఈ కార్యక్రమం అమలవుతుంది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న రోడ్ సేఫ్టీ అవగాహన మంత్‌కు, అలాగే రోడ్డు భద్రత అవగాహనను చురుకుగా ప్రోత్సహించాలన్న ఐఆర్డీఏఐ ఆదేశాలకు అనుగుణంగా, ఈ ప్రచారం రోడ్డు భద్రతను మరింత ఆసక్తికరంగా, గుర్తుండిపోయేలా చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. 'టాకింగ్ జీబ్రా రిటర్న్స్' ద్వారా జునో రోడ్డు భద్రతను ప్రోత్సహించడమే కాకుండా, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బాధ్యతాయుత రోడ్డు ప్రవర్తనను ప్రదర్శించే మంచి డ్రైవర్లను గుర్తించి సత్కరిస్తోంది. ఈ కార్యక్రమం జునో యొక్క కొనసాగుతున్న స్మార్ట్‌డ్రైవ్ క్యాంపెయిన్ అయిన 'గుడ్ డ్రైవర్లు జునోను ఎంచుకుంటారు' అనే సందేశాన్ని మరింత బలోపేతం చేస్తోంది. మంగళవారం, జనవరి 20 నుంచి ప్రారంభమై ఈ నెలంతా కొనసాగనున్న ఈ కార్యక్రమం ముంబై, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా, అహ్మదాబాద్, గోవా, గుంటూరు నగరాల్లోని ఎంపిక చేసిన ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద నిర్వహించబడుతుంది. ఈ సంవత్సరం సరదా మలుపు ఇస్తూ, 'టాకింగ్ జీబ్రా'తో పాటు ఒక మైమ్ ఆర్టిస్ట్ కూడా పాల్గొంటారు. జీబ్రా లైన్ ముందు ఆగడం, హెల్మెట్లు ధరించడం, సిగ్నల్ కోసం వేచి ఉండడం, పాదచారులకు దారి ఇవ్వడం వంటి సాధారణ రోడ్డు భద్రతా చర్యలను వారు నటిస్తూ చూపిస్తారు. ఇవి ప్రయాణికులకు వెంటనే అనుసంధానమయ్యేలా దృశ్యాత్మకంగా, భావవ్యక్తీకరణతో ప్రదర్శించబడతాయి. ఈ కార్యక్రమంపై స్పందిస్తూ జునో జనరల్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ షనై ఘోష్ మాట్లాడుతూ, "జునోలో మేము రోడ్డు భద్రత అనేది అందరి భాగస్వామ్య బాధ్యత అని నమ్ముతాము. మంచి డ్రైవింగ్ ప్రవర్తన వైపు ప్రోత్సహించడంలో సానుకూల ప్రోత్సాహం ఎంతో ప్రభావవంతమైనదని మా విశ్వాసం. గత సంవత్సరాలుగా 'టాకింగ్ జీబ్రా' వంటి ఆన్-గ్రౌండ్ కార్యక్రమాల నుంచి, సురక్షితంగా, బాధ్యతాయుతంగా డ్రైవ్ చేసే వారికి బహుమతులు అందించే మా మొబైల్ టెలీమాటిక్స్ ఆధారిత జునో స్మార్ట్‌డ్రైవ్ కార్ ఇన్సూరెన్స్ వంటి ఉత్పత్తి ఆవిష్కరణల వరకు, అవగాహనకు మించి కార్యక్రమాలను మేము నిర్మించాము. దేశంలో డ్రైవింగ్ ప్రవర్తనను సానుకూలంగా మార్చడమే మా లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా మంచి డ్రైవర్లను సత్కరించి, మరెందరినైనా వారితో చేరాలని ప్రోత్సహిస్తూ భారత రహదారులను మరింత సురక్షితంగా మార్చాలనుకుంటున్నాము" అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక రోడ్డు ప్రమాదాలు, మరణాల రేట్లలో ఒకటిగా భారత్ కొనసాగుతున్న నేపథ్యంలో, నిరంతర అవగాహన, ప్రవర్తనా బలపరిచే చర్యలు ఎంతో కీలకంగా మారాయి. ఐఐటీ ఢిల్లీకి చెందిన ట్రిప్ సెంటర్ విడుదల చేసిన "ఇండియా స్టేటస్ రిపోర్ట్ ఆన్ రోడ్ సేఫ్టీ 2024" ప్రకారం, రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించడంలో దేశం నెమ్మదిగా ముందుకెళ్తోంది. స్వీడన్ వంటి రోడ్డు భద్రతలో ముందున్న దేశాలతో పోలిస్తే, 1990లో ఒక భారతీయుడు రోడ్డు ప్రమాదంలో మరణించే అవకాశం 40% ఎక్కువగా ఉండగా, 2021 నాటికి ఆ ప్రమాదం దాదాపు ఆరు రెట్లు పెరిగిందని నివేదిక చెబుతోంది. "రోడ్ యాక్సిడెంట్స్ ఇన్ ఇండియా రిపోర్ట్ (2022)" ప్రకారం, 4,61,312 ప్రమాదాలు నమోదై, వాటిలో 1,68,491 మరణాలు, 4,43,366 గాయాలు సంభవించాయి. సగటున ప్రతి గంటకు 53 ప్రమాదాలు, 92 మరణాలు భారత్‌లో జరుగుతున్నాయి. ఇది రోడ్డు భద్రత కోసం నిరంతర ప్రయత్నాల అత్యవసరతను స్పష్టంగా చూపిస్తోంది. ప్రపంచ గణాంకాల ప్రకారం, ప్రపంచంలోనే అత్యధిక రోడ్డు ప్రమాదాలు భారత్‌లోనే జరుగుతున్నాయి. జునో రోడ్డు భద్రతను కేవలం అవగాహన వరకే పరిమితం చేయకుండా ఉత్పత్తి ఆవిష్కరణల ద్వారా ముందుకు తీసుకెళ్తోంది. జునో స్మార్ట్‌డ్రైవ్ మోటార్ ఇన్సూరెన్స్‌లో భారత్‌లో తొలిసారిగా క్రాష్-డిటెక్షన్ సామర్థ్యం ఉంది. జునో యాప్‌లోని స్మార్ట్‌ఫోన్ టెలీమాటిక్స్‌ను ఉపయోగించి ప్రమాదాలను స్వయంచాలకంగా గుర్తించడం, సపోర్ట్ టీమ్‌లకు అలర్ట్ చేయడం, వేగంగా సహాయం, క్లెయిమ్స్ ప్రక్రియను ప్రారంభించడం వంటి సౌకర్యాలు ఇందులో ఉన్నాయిఅవసరమైన క్షణంలో తక్షణ సహాయాన్ని అందిస్తుంది. జునో జనరల్ ఇన్సూరెన్స్ హెడ్ మార్కెటింగ్ & కమ్యూనికేషన్స్ కేతన్ మాంకికర్ మాట్లాడుతూ, "టాకింగ్ జీబ్రా మా కోసం కేవలం ఒక ప్రచారం మాత్రమే కాదు. రోడ్డు భద్రతను రోజువారీ సంభాషణలో భాగంగా ఉంచేందుకు మేము నిర్మిస్తున్న ఒక వేదిక. గత సంవత్సరం ఇది ఆ సంభాషణను ప్రారంభించడంలో సహాయపడింది. ఈ సంవత్సరం 'టాకింగ్ జీబ్రా రిటర్న్స్'తో, ట్రాఫిక్ నియమాలను పాటించే మంచి డ్రైవర్లను గుర్తించి సత్కరించడం ద్వారా ముందుకు తీసుకెళ్తున్నాము. సానుకూల ప్రోత్సాహం, హాస్యం, ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద కనిపించే సాధారణ మానవ క్షణాలను జోడించడం ద్వారా, రోజువారీ ప్రవర్తనను కనిపించేలా, ఆకాంక్షించదగినదిగా మార్చుతున్నాము. మంచి డ్రైవింగ్ గుర్తించబడుతున్నప్పుడు, మరింత మంది సహజంగానే దానిని అనుసరిస్తారు. మేము నమ్మే బ్రాండ్ ఆధారిత ప్రవర్తనా మార్పు ఇదే" అని అన్నారు. సిగ్నళ్లను దాటి రోజువారీ సంభాషణల్లోకి ఈ సందేశాన్ని తీసుకెళ్లేందుకు జునో జనరల్ ఇన్సూరెన్స్ ప్రముఖ రేడియో ఛానళ్లతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. అలాగే బ్రాండ్ సోషల్ మీడియా వేదికలపై కూడా ఈ ప్రచారం విస్తృతంగా ప్రచారం చేయబడుతుంది. టాకింగ్ జీబ్రా ఉద్యమంలో చేరి రోడ్డు భద్రతను రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని జునో జనరల్ ఇన్సూరెన్స్ అందరినీ ఆహ్వానిస్తోంది. ఎందుకంటే రోడ్డు భద్రత ఒక ఎంపిక కాదు.



# హుతలె ధి చేంజ్ పేరుతో ఒక ఇనిషియేటివ్ లాంచ్

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఇన్సులినేషన్ వల్ల ఏర్పడే ఎమోషనల్ టాల్ ని తట్టుకోవడము, భారతదేశములో మధుమేహము మేనేజ్మెంట్ అడ్డంకుల పట్ల ఇన్నోవేషన్-ఆధారిత అవగాహనకు ఎక్సుర్టులు పిలిపునిస్తునారు. హుతలె ధి చేంజ్ పేరుతో ఒక ఇనిషియేటివ్ ని లాంచ్ చేసింది. ఇది ఒక జాతీయ స్థాయి అవగాహన ఇనిషియేటివ్, ఇందులో బాలీవుడ్ యాక్ట్రెస్ రవీనా టండన్ పాల్గొన్నారు. ఇన్సులిన్ థెరపీతో పాటు అసోసియేట్ అయ్యే ఎమోషనల్ ప్రవర్తనా అడ్డంకులను పరిష్కరించడము దీని ఉద్దేశ్యము, మధుమేహము భారతదేశములోని ప్రజల ఆరోగ్యపు చాలెంజ్లలో అత్యంత వత్తిడి కలిగించే సమస్యగా మారింది, ఇది దీర్ఘకాల రుగ్మతలు జీవితాలు కోల్పోవడానికి దోహదము చేస్తోంది. 10 కోట్ల మంది భారతీయులు ఈ రోగముతో బాధపడుతున్నారు మన దేశముని 'ప్రపంచపు మధుమేహపు రాజధాని అని పిలుస్తున్నారు. ఆందోళనకరమైన విషయము ఏమిటంటే, కేవలము 27.5 శాతం మంది ప్రజలకు మాత్రమే వారి పరిస్థితి పట్ల అవగాహన వుంది 7 శాతం మంది ప్రజల రక్తపు చక్కెర స్థాయిలు కంట్రోలులో వున్నాయి. ఈ సంఖ్యలు క్లినికల్ ఛాలెంజ్లను హైలైట్ చేయడమే కాక, ఈ రోగుల దైనందిన పోరాటాలను ప్రతిబింబి స్తాయి, ఈ రోగులు భయము, సిగ్మా లేదా వారి పరిస్థితి పట్ల అవగాహన లేక, లభ్యతలో వున్న ఆస్టన్లు తెలియక చికిత్సను ఆలస్యము చేసుకుంటున్నారు లేదా వదిలీ వేస్తున్నారు. ఈ నిజ జీవిత అడ్డంకులను పరిష్కరించాల్సిన అవసరాన్ని హైలైట్ చేస్తూ, కన్సల్టెంట్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ వై. ఐశ్వర్య అన్నారు.




## బ్లెండర్స్ ప్రైడ్ ముజ్జి జెనిత్ బ్లాక్ ఎడిషన్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు ప్రీమియం విస్కీ విభాగంలో నాయకునిగా ఉన్న బ్లెండర్స్ ప్రైడ్, బ్లెండర్స్ ప్రైడ్ జెనిత్ బ్లాక్ ఎడిషన్ విడుదలను ప్రకటించింది. ఒక నిజమైన, విలక్షణమైన అనుభవాన్ని సృష్టించడానికి ఆకర్షణీయమైన నలుపు రంగు అందాన్ని దిగ్గజపు బ్లెండర్స్ ప్రైడ్ బ్లెండ్ తో కలిపిన లిమిటెడ్ ఎడిషన్ ఇది. మెరుగైన విలాసం, విలక్షణతకు ప్రాధాన్యతనిచ్చే ఆకర్షణీయమైన నలుపు రంగు డిజైన్‌లలో ఉంచిన జెనిత్ బ్లాక్ ఎడిషన్ అర్హత కలిగిన విస్కీ విజ్ఞుల కోసం సూక్ష్మంగా రూపొందించబడిందని పెర్నాడ్ రికార్డ్ ఇండియా సీఎంవో దేబాశ్రీ దాస్ గుప్తా పేర్కొన్నారు. పాన్-ఇండియా విడుదల కోసం ప్రణాళిక చేయబడిన, బ్లెండర్స్ ప్రైడ్ జెనిత్ బ్లాక్ ఎడిషన్ ప్రస్తుతం ప్రత్యేకమైన స్టోర్స్‌లో మాత్రమే లభిస్తోంది.

## మార్కెట్‌ప్లేస్ గవర్నెన్స్ ఫ్రేమ్‌వర్క్‌ను విస్తరించిన ఫ్లిప్‌కార్ట్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశానికి చెందిన స్వదేశీ ఈ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ ఫ్లిప్‌కార్ట్, తన ప్లాట్‌ఫారమ్ అంతటా న్యాయం, నిజత్వం, విశ్వాసాన్ని నిలబెట్టే లక్ష్యంతో కంప్లయన్స్ గవర్నెన్స్ ఫ్రేమ్‌వర్క్‌ను నిరంతరం బలోపేతం చేస్తూ పెట్టుబడులు పెడుతోంది. సంస్థ అంతటా ఏకరీతి ప్రమాణాలు, బలమైన అంతర్గత నియంత్రణలు, ఆడిట్‌కు సిద్ధంగా ఉన్న ప్రక్రియలతో పనిచేసేలా ఈ వ్యవస్థలు రూపొందించబడ్డాయి. లక్షలాది ఉత్పత్తి జాబితాలు, 14 లక్షలకు పైగా విక్రేతలు ఉన్న విశాలమైన మార్కెట్‌ప్లేస్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ ముందస్తు, బహుస్థాయి విధానం అత్యంత కీలకంగా మారింది. ఆధునిక సాంకేతికత, క్రమబద్ధమైన మానవ పర్యవేక్షణ, స్పష్టంగా నిర్వచించిన కంప్లయన్స్ విధానాలను సమన్వయపరిచి, ఫ్లిప్‌కార్ట్ ఒక విశ్వసనీయమైన, సుస్థిరంగా నియంత్రిత వాణిజ్య వాతావరణాన్ని కొనసాగిస్తోంది. దీని ఫలితంగా నిజాయితీ గల వ్యాపారాలు అభివృద్ధి చెందడమే కాకుండా, వినియోగదారులు సురక్షితమైన, నాణ్యమైన ఉత్పత్తులను పొందగలుగుతున్నారు. ఫ్లిప్‌కార్ట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మార్కెట్‌ప్లేస్ హెడ్ సకైత్ చౌదరీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బలమైన మార్కెట్‌ప్లేస్ గవర్నెన్స్ అనేది కేవలం విశ్వాసానికి సంబంధించిన అవసరం మాత్రమే కాదని, దీర్ఘకాలికంగా దృఢంగా, విస్తరించగలిగే డిజిటల్ వాణిజ్య వేదికను నిర్మించడంలో అది కీలకమైన కేంద్రాంశం అని పేర్కొన్నారు.

## ఎన్ఐఐటి యూనివర్సిటీలో 2026 విద్యా సంవత్సరానికి స్కాలర్‌షిప్‌ల ప్రకటన

**విజయవాడ మేజర్ న్యూస్ :** విజ్ఞాన సమాజంలో అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఉన్నత విద్య, అభ్యాసంలో ఆవిష్కరణలను తీసుకురావాలనే దార్శనికతతో స్థాపించబడిన ఎన్ఐఐటి యూనివర్సిటీ, 15 ఏళ్ల ఎక్సలెన్స్‌ను పూర్తి చేసుకుంటూ, 2026 విద్యా సంవత్సరానికి స్కాలర్‌షిప్‌లను ప్రకటించింది. యూనివర్సిటీ ప్రత్యేకమైన 'స్కాలర్ సెర్చ్ ప్రోగ్రామ్' కింద బిబిఎ, బిటెక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్, బిటెక్ సైబర్ సెక్యూరిటీ, బిటెక్ ఐఓటి అండ్ ఆటోమేషన్, బిటెక్ బయోటెక్నాలజీ, బిటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, బిటెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, డ్యూయల్ డిగ్రీ ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సులకు ఈ స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉన్నాయి. పదో తరగతి, పన్నెండో తరగతిలో విద్యార్థి అకడమిక్ ప్రదర్శన ఆధారంగా లేదా సీయూఈటీ, జేఈఈ, శాట్, బిట్సాట్, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో వారి పనితీరు ఆధారంగా ఈ స్కాలర్‌షిప్‌లను అందజేస్తారు. మెరిట్-ఆధారిత స్కాలర్‌షిప్‌లతో పాటు, ఎన్ఐఐటి యూనివర్సిటీ నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న విద్యార్థులకు ప్రత్యేక ట్యూషన్ ఫీజు మినహాయింపులను అందిస్తుంది.

## రొయ్యూరులో పొలం పిలుస్తోంది



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రొయ్యూరు గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోట్లవల్లూరు మండల వ్యవసాయాధికారి శ్రీదేవి పాల్గొని రైతులకు ప్రస్తుత రబీ, మొక్కజొన్న, మరికొన్ని వాణిజ్య పంటల సాగు పై సలహాలు, సూచనలు అందించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక పిఎసిఎస్ నుండి రైతులకు అవసరమైన ఎరువులను ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రొయ్యూరు పిఎసిఎస్ చైర్మన్ లుక్కా రేణుకరావు, పలువురు రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నితిన్ నబీన్‌కి శుభాకాంక్షలు



**బీజేపి కృష్ణాజిల్లా అధ్యక్షులు తాతనేని శ్రీరామ్**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బిజెపి కృష్ణాజిల్లా శాఖ తరపున జాతీయ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా ఎన్నికై పదవీ బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు తాతనేని శ్రీరామ్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,బిజెపి అగ్ర నేతలు జె పి నడ్డా సారథ్యంలో యువ రక్తం ఉరకల వేస్తూ దేశం నలుమూలల భారతీయ జనతా పార్టీ అగ్రగామిగా నిలపడానికి యువనేతగా పేరు తెచ్చుకున్న నబీన్ సమర్థవంతమైన నాయకత్వంలో పనిచేయడం బిజెపి నాయకులు కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సామాన్య కార్యకర్త నుండి జాతీయస్థాయి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పార్టీ పట్ల నిబద్ధతకు విశ్వాసంకు నిదర్శనమని తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను భారతీయ జనతా పార్టీ ఉన్నతంగా నిలుపుతుంది. అనడానికి ఈరోజు జరిగిన మహోన్నత మహోత్సవం ప్రత్యక్ష ఉదాహరణ అని కొనిఆడారు. కృష్ణాజిల్లా ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులకు శుభాకాంక్షలు అని,కృష్ణాజిల్లా బిజెపి అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ తెలియజేశారు.

## గోపు సత్యనారాయణకి శుభాకాంక్షలు తెలిపిన వెనిగండ్ల రాము, రావి వెంకటేశ్వరరావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన గోపు సత్యనారాయణ గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాముని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుని గుడివాడలో మర్యాద పూర్వకంగా కలిసిన గోపు సత్యనారాయణ ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పదితరగతి విద్యార్థుల కొరకు స్టడీ మెటీరియల్ పంపిణి



**వత్సవాయి జనవరి 21 మేజర్ న్యూస్:** నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు వీలుగా రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను లాహోరి నాగరాజు మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాల కన్నె వీడులో ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ. ఈ మెటీరియల్ సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్, అనుభవజ్ఞులైన సీనియర్ ఉపాధ్యాయులు చే రూపొందించబడినది కాబట్టి సిడి గ్రేడ్ విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని గరిష్ట ఉత్తీర్ణత సాధించాలని కోరారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారు అజ్మీర్ కొండ మాట్లాడుతూ గతంలో ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని చాలామంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయిన సందర్భం ఉందనిడి పి ఆర్ టి యు ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యస్ కె జాను, రాష్ట్ర కార్యదర్శి వై.మల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి అజ్మీర్ వెంకటప్పయ్య మండల గౌరవ అధ్యక్షులు కిరణ్ కుమార్, బిహెచ్ మొంగియా, జిల్లా ఉపాధ్యక్షులు, ఉపాధ్యాయ సేవాదళ్ మండల కార్యదర్శి బి.పూర్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు సామినేని శ్రీనివాసరావు,ఖలీమ్, గోవిందరాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పాఠశాలకు మినీ మైక్ సెట్, క్రీడా వస్తువులు




**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కనుమూరులో గల మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన యలమంచిలి పిచ్చేశ్వరరావు దాతృత్వంతో ఆట వస్తువులను సమకూర్చారు. పాఠశాలలో అసెంబ్లీ నిర్వహణ, విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అవసరమైన మినీ మైక్ సెట్‌ను, అలాగే విద్యార్థులు ఆడుకునేందుకు అవసరమైన వివిధ రకాల ఆట వస్తువులను ఆయన సమకూర్చి బుధవారం పాఠశాలకు అందజేశారు. మండల పరిషత్ పూర్వపు అధ్యక్షురాలు దగ్గుపాటి ఉష, విద్యా కమిటీ చైర్మన్ కొల్లూరి బెనర్జీ తదితరులు పాల్గొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లంక నరేంద్ర, ఉపాధ్యాయులకు ఆట వస్తువులను, మైక్ సెట్ ను అందజేశారు. తమ పాఠశాలకు ఆట వస్తువులను, మైక్ సెట్ ను అందజేసిన పిచ్చేశ్వరరావుకు ఈ సందర్భంగా విద్యాకుటుంబం తరపున ప్రధానోపాధ్యాయులు నరేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

# నేరాల నివారణకు నిఘా నేత్రాల ఏర్పాటు



**గుడ్లవల్లేరు జనవరి 21 మేజర్ న్యూస్ :** సమాజంలో అన్ని రకాల నేరాల నివారణతో పాటు పోలీసు దర్యాప్తుకు సీసీ కెమెరాలు దోహదమవుతున్నాయి. దీనితో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సీసీ కెమెరాల ఏర్పాటుపై దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డివిజన్‌లో వందలాది కెమెరాలను పలువురు దాతల సహకారంతో పోలీసులు ఏర్పాటు చేశారు. గుడ్లవల్లేరు మండలంలో వందలాది కెమెరాలను గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, కాలేజీలు, ప్రధాన ఆలయాలు, చర్చిలు, మసీదుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్నారు. అలాగే కొందరు దాతల సహకారంతో సీసీ కెమెరాలను అన్ని ప్రధాన ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. గతంలో కేవలం నాలుగు సీసీ కెమెరాలతో ప్రారంభమైన ఈ కార్యక్రమం అన్ని గ్రామాల్లో వందలాది కెమెరాలను స్థానిక పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ కెమెరాలను ఏర్పాటు చేయటం వలన ప్రతి ప్రధాన కూడలిలో ఏమి జరుగుతుందనేది పోలీసు స్టేషన్‌లోని మోనిటర్‌లో కనబడుతుంది. నేరాలు, చోరీలు, సంఘ వ్యతిరేక చర్యలు జరగకుండా ఈ నిఘా ఉపయుక్తమవుతుంది. ఈ సీసీ కెమెరాల వలన గతంలో గుడివాడ పట్టణంలో రెండు చోరీల విషయంలో కూడా దొంగల్ని పోలీసులు గుర్తించారు. అలాగే గుడ్లవల్లేరు మండలంలో కూడా ఎవరు ఎక్కడ నేరం చేసినా పట్టుబడే విధంగా వీటిని బిగిస్తున్నారు. వీటికి 20రోజుల మెమరీ ఉంటుంది. బయట వ్యక్తులు ఆ ప్రాంతంలోకి వచ్చినా తెలిసిపోయే విధంగా నిఘా నేత్రాల్ని ఏర్పాటు చేశారు. ఇంకా క్యాంటిన్, హాస్టల్, కాలేజీ, సొంత ఇళ్లు, వ్యాపారాల వంటి ప్రాంతాలతో సహా మరో కెమెరాల్ని ఏర్పాటు చేశారు. దీనితో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయి. ఒకవేళ ఏదైనా నేరం, ఘోరం జరిగినా నిందితులు నిఘా నేత్రాలకు చిక్కాల్సిందే.

## గ్రామాల ప్రధాన కూడళ్లు, కాలేజీలు, ఆలయాలు, చర్చిలు, మసీదుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు





**రూ.లక్షలతో సీసీ కెమెరాలు**

**వల్లభనేని సుబ్బారావు,**
**గుడ్లవల్లేరు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్**

శాంతి భద్రతల రీత్యా పోలీసు వారి కోరిక మేరకు మోనిటర్, వైర్లతో సహా లక్ష రూపాయల విలువైన సీసీ కెమెరాలను నెహ్రూ పశువుల సంత, గ్రామాభివృద్ధి సంఘం తరపున అందించాం. బస్టాండ్ సెంటర్‌లో కూడా ఈ కెమెరాలను ఏర్పాటు చేశారు. అలాగే మా ఐటీఐ కళాశాలలో కెమెరాలను ఏర్పాటు చేశాం. పశువుల సంత, కాలేజీతో పాటు ల్యాబ్‌లో జరిగేవి కనబడతాయి.

**నానాటికీ పెరుగుతున్న సీసీ కెమెరాల వినియోగం :**

**ఎన్.వి.వి.సత్యనారాయణ, గుడ్లవల్లేరు ఎస్.ఐ**



నానాటికీ సీసీ కెమెరాల వినియోగం ప్రజానీకంలో పెరిగిపోతుంది. ఈ టెక్నాలజీ వలన నేరాలను అదుపు చేయవచ్చు. నేరాలు జరిగినా నిందితులు తప్పించుకోలేరు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుడ్లవల్లేరు మండలంలోని అన్ని చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే మండలంలోని 22పంచాయితీల్లో 200పైగా సీసీ కెమెరాలను బిగించటం జరిగింది. దీనితో ఈ సీసీ కెమెరాల వలన పదుల సంఖ్యంలో కేసులను పరిష్కారం చేశాం.

## కూడేరు బ్రాంచ్ టైల్ డ్యాంకు మరమ్మతులు చేయండి



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అలినఖిపాలెం గ్రామానికి చెందిన పలువురు రైతులు తమ పంట పొలాలకు సాగునీరు అందించే కాలువకు మరమ్మతులు చేపట్టాలని నీటిపారు శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. తమ పంట పొలాలకు మీరు అందించే కూడేరు బ్రాంచ్ కాలువ టైల్ డ్యాం పలుచోట్ల కూలిపోయిందని, దీని కారణంగా దిగువనున్న పొలాలకు సాగునీరు అందడం లేదని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. దాదాపు రెండు సంవత్సరాలుగా తాము సాగునీరు అందక ఇబ్బందులకు గురవుతున్నామని, మరమ్మతులు చేయడం ద్వారా దాదాపు దిగువన సాగులో ఉన్న 150 ఎకరాల పంట పొలాలకు సాగునీరు అందించి తమను ఆదుకోవాలని వారు కోరారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి ఈ కాలువకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి తమ పంట పొలాలకు సాగునీరు అందించాలని ఆ గ్రామ రైతులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు మీర్జా నజఫ్ ఆలి, ఆలీ హైదర్, హుస్సేన్, నీటి వినియోగదారుల సంఘం మాజీ అధ్యక్షులు మీర్జా అజ్గత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీ సాయి మందిర వార్షికోత్సవ వేడుకలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలోని కౌతవరం శ్రీ షిర్డీ సాయి వార్షికోత్సవ వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజాము నుంచే బాబా వారికి పంచామృత అభిషేకాలు, పూలాభిషేకాలు, అర్చన కార్యక్రమాలు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాగునీటి డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ మల్లిపెద్ది సుబ్రమణ్యం, మాధవి దంపతులు సాయినాధునకు పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి ప్రపత్తులతో స్వామి వారి ఆశీస్సులు పొందారు. శ్రీ షిర్డీ సాయి సేవా కమిటీ చైర్మన్ కానూరి బాలకష్ణ మోహన్(బాలు) పర్యవేక్షణలో అర్చకుడు చావలి మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో క్రతువులు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమాన్ని మల్లిపెద్ది సుబ్రమణ్యం, మాధవి దంపతుల ఆర్థిక సహకారంతో చేపట్టారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బొబ్బా ఝాన్సీలక్ష్మి, వడ్లమూడి సీతారామమ్మ, తూము ప్రమీల రాణి, వడ్లమూడి పద్మజ, పడమటి సుజాత, కళ్ళేపల్లి సుధారాణి, రంగనాయకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వ వి.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కళాశాల రాజనీతి శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో అధ్యాపకులు డాక్టర్ ఎం.సుందర్ రావు అధ్యక్షతన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని వివిధ రకాల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. మాధవి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమం అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఓటు అనేది సమాజంలో మార్పు తీసుకురావడానికి దోహదపడుతుందని ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకొని ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ ఎం సుందర్రావు మాట్లాడుతూ ఈ 2026 జాతీయ ఓటర్ల దినోత్సవం యొక్క ప్రాముఖ్యత నినాదం నా భారత్, నా ఓటు"అనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం నినాదం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల కోసం నడిచే పరిపాలనే ప్రజాస్వామ్యం. ఈ వ్యవస్థలో రాజైన పేదవాడైనా ఓటు హక్కు విషయంలో అందరూ సమానులే అని చెప్పడానికి ఉద్దేశించబడినదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన, డిబేట్, సాంగ్స్, డ్రాయింగ్ నిర్వహించారు. ఈ పోటీలలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఓటర్ల దినోత్సవం నాడు వారికి అందజేయడం జరుగుతుందని. అలాగే 18 సంవత్సరాలు నిండినటువంటి ప్రతి ఒక్కరిని కూడా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే.ఆర్. మంజుల,చరిత్ర అధ్యాపకులు కెప్టెన్ ఆర్. వెంకయ్య, అర్థశాస్త్ర అధ్యాపకులు జి. సురేష్ బాబు బి. శివ నాగేశ్వరరావు, డాక్టర్ సి. హెచ్. ఆనంద్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా చదవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు



**పామర్రు మేజర్ న్యూస్:** ప్రణాళిక బద్ధంగా, పట్టుదలతో చదవడం ద్వారా పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం పామర్రు లోని శ్రీ కంచల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ స్ఫూర్తి స్టడీ మెటీరియల్ ఆయన అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో పదవ తరగతి అత్యంత కీలకమైన మలుపు అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి జీవితంలో 10వ తరగతి మొదటి పరీక్ష అని, అది అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత కావడం ద్వారా ఉన్నత చదువులకు రాజమార్గం ఏర్పడుతుందన్నారు. కావున ప్రతి విద్యార్థి కృషి, పట్టుదలతో ఇష్టపూర్వకంగా చదువుకుని భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. విజయం అదృష్టం కాదని, క్రమశిక్షణతో కూడిన నిరంతర శ్రమ ఫలితం అని పేర్కొన్నారు. స్వామి వివేకానందుడు చెప్పినట్లుగా, "లేవండి, మీ లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి, వెనక్కి తిరిగి చూడకండి." ఈ మాటలు మీ ప్రతి దైనందిన చదువుకు దిశానిర్దేశకంగా ఉండాలన్నారు. విద్యార్థులు అభ్యాసాన్ని మరింత సులభంగా, సమర్థవంతంగా చేయాలనే ఉద్దేశంతో,, ప్రేరణ స్ఫూర్తి.... భవితకు భరోసా, 100 రోజుల యాక్షన్ ప్లాన్లలో సూచించిన ముఖ్యమైన ప్రశ్నలు, భావనలు, అభ్యాస లక్ష్యాల ఆధారంగా ఈ స్టడీ మెటీరియల్ మీ కోసం రూపొందించబడిందన్నారు. ఇది పాఠ్యపుస్తకాలకు తోడుగా, పరీక్షల దృష్ట్యా అత్యంత అవసరమైన అంశాలను స్పష్టంగా అర్థమయ్యేలా అందిస్తుందని తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రతి విద్యార్థికి ఉచితంగా అందిస్తున్నామన్నారు. "మీరు సాధించాలనుకునే కలలు ముందుగా మిమ్మల్ని నిద్రపోనివ్వకుండా చేయాలి."ఆ కలలను సాకారం చేసుకునే శక్తి మీలోనే ఉంది. అవసరం ఉన్నది సరైన దిశలో అంకితభావంతో కృషి చేయడమేనని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విద్యార్థులారా, మీ విజయం కేవలం మీ వ్యక్తిగత గెలుపు మాత్రమే కాదని మీ తల్లిదండ్రుల ఆశలు, మీ ఉపాధ్యాయుల నిరంతర కృషి, సమాజం మీపై ఉంచిన విశ్వాసానికి ప్రతిఫలమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని గౌరవిస్తూ, రోజువారీ పునరావృత్తితో, సమయపాలనతో చదివితే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. ఈ స్టడీ మెటీరియల్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకొని, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాకు గర్వకారణంగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. రాబోయే మార్చి 2026 పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రంలోనే అత్యున్నత స్థానంలో నిలవాలని హృదయపూర్వకంగా ఆశిస్తూ, ఆ దిశగా కృషి చేసే ప్రతి విద్యార్థిని, విద్యార్థినిని ఎమ్మెల్యే కుమార్ రాజా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి-2 జి.పద్మవాణి, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పి.సామ్రాజ్యం, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చాట్రగడ్డ లక్ష్మీ శిరీష, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పదవ తరగతి విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 150 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఎమ్మెల్యే అందజేశారు.



## జిల్లా పోలీస్ శాఖ ఆదేశాలు బేఖాతార్

### ట్రాఫిక్ సిబ్బంది కష్టాన్ని నీరుగారిస్తున్న మాల్స్ అండ్ మార్ట్ నిర్వాహకులు

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** కనుమరుగవుతున్న సర్వీస్ రోడ్డు కొన్ని నెలలుగా ట్రాఫిక్ సిబ్బంది కష్టపడి ఆర్టీసీ బస్సులను బస్ స్టాప్ వద్ద నిలిపేందుకు నానా కష్టాలు పడి ఘాట్లో పెడితే విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా ట్రాఫిక్ సిబ్బంది తగు చర్యలు చేపడుతుంటే మరొక పక్క ఆల్ఫా సూపర్ మార్కెట్, విశాల్ మార్ట్ నిర్వాహకులు ఎటువంటి పార్కింగ్ ప్లేస్ లు లేకుండా సర్వీస్ రోడ్లపై నేషనల్ హైవేపై వాహనాలు నిలిపివేయడం వల్ల సర్వీస్ రోడ్డు కనుమరుగవుతుంది ఇంత జరుగుతున్నా మాల్స్ నిర్వహకులపై సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు దారితీస్తున్నాయి అంటూ స్థానిక ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి మాల్స్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కూచిపూడిని సందర్శించిన కేంద్ర పర్యాటక శాఖ బృందం



**మొవ్వ మేజర్ న్యూస్:** వారసత్వ కళల గ్రామంగా కూచిపూడిని తీర్చిదిద్దేందుకు గ్రామాభివృద్ధి కోసం మూడు కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచేందుకుసన్నాహాలు చేస్తున్నట్లు పర్యాటకశాఖ కేంద్ర బృందం తెలిపింది. నాట్య క్షేత్రమైన కూచిపూడి లోని నాట్యపుష్కరిణి, నాట్య లెజెండ్ పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం స్మృతి సదనం, శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నుంచి డాక్టర్ చింతా రామనాథం ఇంటి వరకుగల రహదారినిఆ బృందం బుధవారం పరిశీలించింది. వీటి ఆధునికరణకోసం ప్రభుత్వం కేటాయించిన నిధులతో నిర్వహించే అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ప్రకటించారు. కేంద్ర పర్యాటక శాఖ అధికారుల బృందం తో పాటు సర్పంచ్ కొండవీటి. వెంకట రమణ విజయలక్ష్మి, ఎంపీడీఓ డి. సుహాసిని, కార్యదర్శి పి. శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి వీరంకితులసీదాసు, వెల్ఫేర్,ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి. ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### గ్రామాల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

### ఎంపీపీ పాలడుగు జోత్స్న

### దాములూరులో తాగునీటి సమస్య పరిష్కారానికి 20 లక్షలు మంజూరు

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, అసంపూర్తిగా ఆగిపోయిన పెండింగ్ పనులను సైతం వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జోత్స్న. బుధవారం మండల పరిధిలోని దాములూరు గ్రామంలో ఆమె పర్యటించారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందని స్థానికులు ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన పాలడుగు జోత్స్న తాగునీటి సమస్య పరిష్కారానికి 20 లక్షలు మండల పరిషత్ నిధుల నుండి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వెంటనే ప్రతిపాదనలు రెడీ చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి



తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని... అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు ఉపందుకున్నయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నల్లూరి అప్పారావు, ఎంపీడీవో శకుంతల, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, సొసైటీ చైర్మన్ నల్లూరి అప్పారావు, కార్యదర్శి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సమస్యల్ని సత్వరమే పరిష్కరించాలి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** రెవిన్యూ సమస్యలను సత్వరమే పరిష్కారం చేసి ప్రజల మన్ననలు పొందాలని తహసీల్దార్ బి.లోక రాజు పిలుపునిచ్చారు. గుడ్లవల్లేరు తహసీల్దార్ కార్యాలయములో రెవిన్యూ సమస్యలు సత్వర పరిష్కార దిశగా మండలంలోని రెవిన్యూ ఉద్యోగులందరికీ ప్రత్యేక సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు రెవిన్యూ క్లినిక్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కింద రెవిన్యూ, సర్వే, భూ రికార్డుల శాఖకు సంబంధించిన అన్ని రకాల సమస్యలు సత్వర పరిష్కారం చేయాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు ప్రజల నుండి వచ్చు అర్జీలు పరిష్కార నిమిత్తం సహాయ పడాలని తహసీల్దార్ లోకరాజు ఆదేశించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పొట్లూరి శివకుమార్, డీటీ రత్నకుమారి, జూనియర్ అసిస్టెంట్ చిరంజీవి, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ హనుమంతరావు, మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, వీఆర్వోలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అవార్డుకు కూచిపూడి హైస్కూల్ ఎంపిక



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్-2025"అవార్డుకు ఎంపికయ్యింది. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి-1 అమ్ముల భాను ప్రకాష్ బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. కృష్ణాజిల్లాలోని 197 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూచిపూడి పాఠశాలకేఈ ఘనత లభించడం ఎంతో ఆనంద దాయకమని పేర్కొన్నారు. ఈనెల 26వ తేదీన న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమి రెడ్డి. అనుపల్లవి భువనేశ్వరి ఈ అవార్డునుస్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ఈ రేటింగ్ సాధించడంలో ముఖ్యపాత్ర పోషించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమి రెడ్డి అనుపల్లవి భువనేశ్వరి, ఆయా టి. నాగలక్ష్మి, రాత్రి కాపలాదారుడుకు అభినందనలు తెలిపారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆయా, నైట్ వాచ్మెన్లను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు సిఆర్పిలు టి.సమర్పణ రావు సి.హెచ్. శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

## జనవరి 28 నుంచి ఫిబ్రవరి 2 వరకు సత్యదేవుని బ్రహ్మోత్సవాలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జనవరి 21:** మండల కేంద్రంలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి దేవస్థాన బ్రహ్మోత్సవాలను ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 2వరకు నిర్వహించనున్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు బుధవారం ఆలయ ప్రాంగణంలో రొంపిచర్ల శ్రీనివాసాచార్యలు, పవన్‌కుమార్ వేద పండితుల వేద మంత్రోచ్ఛారణ నడుమ రాట పాతారు. కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు కొప్పురావూరి రవి, మురాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 22, 23న విద్యుత్ ధరలపై ప్రజాభిప్రాయాసేకరణ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ది.22.01.26 గురువారం, 23.01.26 శుక్రవారంలలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఏ పి ఈ ఆర్ సి) వారి సమక్షంలో ఏ పి ఈ ఆర్‌సి చైర్మన్ పివి ఆర్ రెడ్డి ఆధ్వర్యంలో 2026-27 ఆర్ధిక సంవత్సరంనకు సంబంధించి విద్యుత్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయాసేకరణ సమా వేశము జరుపబడునని ఏపీసీపీడీసీఎల్ పి ఆర్ ఓ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశములో విద్యుత్ యూనిట్ల యొక్క రేట్లు, వివిధ కేటగిరీల టారిఫ్‌లపై వినతులు, అభిప్రాయ సేకరణ చేయుట జరుగును. ధరలు, ప్రతిపాదనలపై బహిరంగ విచారణను ఉదయం 10:30 నుండీ మధ్యాహ్నం 1:30 వరకూ వ్యక్తిగతంగా అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండీ 4 గంటల వరకూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొనసాగించబడునని తెలిపారు.

## రాధాకృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రుటౌన్ 15వ వార్డులో కొల్లి రాధాకృష్ణారెడ్డి ఇటీవల మృతిచెందగా బుధవారం జరిగిన ఆయన పెద్దకర్మ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు తూర్పు కృష్ణాజిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పార్టీ నాయకులు చాట్ల రమేష్, మంతెన రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ అధ్యక్షులుగా నందిపాటి



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వగ్రామ వాసవి క్లబ్ శ్రీ లక్ష్మీ గణపతి నూతన అధ్యక్షులుగా నందిపాటి. రామచంద్ర రావు, కార్యదర్శిగా పువ్వాడ. సురేష్, కోశాధికారిగా మాటూరి. వెంకటేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం పదవి ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులువేముల. హజరత్తయ్య గుప్తా.వాసవి క్లబ్ జిల్లాగవర్నర్ మాజేటి.హరిప్రసాద్, క్యాబినెట్ సంయుక్త కార్యదర్శి వలివేటి. లక్ష్మీ, క్యాబినెట్ కార్యదర్శి అన్నం.అశోక్ పలువురు వాసవి క్లబ్ ప్రతినిధులు, గ్రామ ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి



**మొవ్వ మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని, జి.రాంజీ బిల్లును వెనక్కి తీసుకోవాలని, కోరుతూ సిపి ఎం పార్టీ కృష్ణాజిల్లా కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మండల శాఖ ఆధ్వర్యం లో మండల పరిధిలోని నిడుమోలు గ్రామ శివారు వీరాయిలంక గ్రామంలో బుధవారం కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శీలం. నారాయణరావు, పార్టీ నిడుమోలు శాఖ సభ్యులు కొనకళ్ల రాంబాబు, ఉపాధి కార్మికులు వీరంకి. సుబ్బారావు,ఈడే. విజయ్ బాబు, బొల్లా రామచంద్రరావు, పామర్తి పుష్ప, ఎనుముల. నాగలక్ష్మి, బొర్రా లక్ష్మి, బొలెం రామకృష్ణ, పామర్తి హనుమంతరావు, నాగేశ్వరావు, సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

## యల్.బి.ఆర్.సి.ఈ లో జె.ఈ.ఈ మెయిన్స్ పరీక్షలు



**మైలవరం, మేజర్ న్యూస్ :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జె.ఈ.ఈ మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కే.అప్పారావు తెలిపారు. బుధవారం నుండి జేఈఈ మెయిన్స్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. కళాశాల సెంటర్‌లో ఈ రోజు నుండి 24 వ తేదీ వరకు, 28,29 వ తేదీలలో జరుగుతాయని,ఐదు రోజులలో మొత్తం 2642 మంది విద్యార్థిని విద్యార్థులు పరిక్ష రాస్తారని తెలిపారు. విద్యార్థులకుఅన్ని సదుపాయాలు కల్పిస్తామని, బుధవారం జరిగిన పరీక్షల్లో 375 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఒప్పో ఇండియా రెనో 15 సిరీస్ ఆవిష్కరణ

### ఏఐ పోర్ట్రైట్ కెమెరా, ఫ్యూర్ టోన్ టెక్నాలజీ, పాపాట్ ఫీచర్లతో ట్రావెల్ ఫొటోగ్రఫీకి చిరునామా



**విజయవాడ, జనవరి 21, మేజర్ న్యూస్ :** ఒప్పో ఇండియా ఈ రోజు తన ప్రీమియం రెనో15 సిరీస్‌ను మూడు వేరియంట్‌లతో రెనో15 ప్రో, రెనో15 ప్రో మినీ, రెనో15 ఆవిష్కరించింది. యువ ప్రయాణికులు, ఫోటోగ్రఫీ ఇష్టపడే వారిని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ సిరీస్లో ఆధునిక కెమెరా సిస్టమ్, ఇంటెలిజెంట్ ఏఐ, ఆకర్షణీయమైన డిజైన్ ఉన్నాయి. ప్రకృతి అంశాల ఇన్స్పిరేషన్ తో కలర్ ఫినిష్‌లు, ప్రపంచంలో తొలి హోలోఫ్యూజన్ టెక్నాలజీ తో, రెనో15 సిరీస్ కాంపాక్ట్, సౌకర్యవంతమైన ఆకృతిని బలమైన నిర్మాణ నాణ్యతతో కలిపి అందిస్తుంది. రెనో15 ప్రో, రెనో15 ప్రో మినీ 200ఎంపీ కెమెరాతో ఫోటోగ్రఫీని కొత్త స్థాయికి తీసుకెళ్తాయి. అద్భుతమైన క్లారిటీని అందిస్తాయి. దీన్ని 50ఎంపీ 3.5ఎక్స్ ఆప్టికల్ జూమ్ లెన్స్, 120ఎక్స్ డిజిటల్ జూమ్, ఫ్యూర్ టోన్ ఇమేజింగ్ టెక్నాలజీ, ఏఐ ఎడిటింగ్ టూల్స్తో అందిస్తుంది. ఈ సందర్భంగా ఒప్పో ఇండియా కమ్యూనికేషన్స్ హెడ్ గోల్డీ పట్నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో 100 మిలియన్లకు పైగా ఒప్పో యూజర్లు ఉన్నారన్నారు. వినియోగదారుల అంచనాలు ప్రీమియం అనుభవాల వైపుకు మారుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా కెమెరా సిస్టమ్‌లు, ఇంట్యూయిటివ్ ఏఐ, ప్రత్యేక డిజైన్, సమగ్ర యూజర్ అనుభవం పరంగా. రెనో సిరీస్ నిరంతరంగా సాధిస్తున్న విజయం మా నిబద్ధతను చాటుతోందన్నారు. వినియోగదారులు కేవలం చిన్నపాటి మార్పుల కంటే, తమ రోజువారీ జీవితంలో నిజంగా ఉపయోగపడే ఫీచర్లనే కోరుకుంటున్నారని ఇది నిరూపిస్తుదన్నారు. గణనీయంగా అభివృద్ధి చెందిన ఇమేజింగ్ సిస్టమ్, లోతైన ఏఐ సామర్థ్యాలు మరింత శక్తివంతమైన ఆల్ - రౌండ్ పర్ఫామెన్స్ అందిస్తూ, యువ భారతీయులు ఎలా ప్రయాణిస్తారో, సృష్టిస్తారో, వారి క్షణాలను ఎలా కాప్చర్ చేసుకుంటారో అనేదానిని దృష్టిలో పెట్టి రూపకల్పన చేయబడిందని తెలిపారు. ఒప్పో తన కొత్త హోలో ఫ్యూజన్ టెక్నాలజీని పరిచయం చేస్తోందన్నారు. ఇది స్మార్ట్‌ఫోన్ అందాన్ని సరికొత్త స్థాయికి తీసుకెళ్తుందని తెలిపారు. వన్ - పీస్ స్కల్ప్టెడ్ గ్లాస్ డిజైన్‌పై, త్రీ డైమెన్షనల్ పొరల వంటి ఎఫెక్ట్‌ను వాడటం ద్వారా ఫోన్‌కు మంచి డెప్త్, పట్టుకుంటే ఒక విభిన్నమైన స్పర్శ కాంతి పడినప్పుడు మెరిసే సరికొత్త రూపాన్ని ఇది అందిస్తుందన్నారు. దీనికి తోడుగా ఒప్పో డైనమిక్ స్టెల్లార్ రింగ్ డిజైన్ ఉందన్నారు. కెమెరా లేఅవుట్‌ని అందంగా ఇంటిగ్రేట్ చేసి, దీని చుట్టూ కాంతి పడినప్పుడు హాలో గ్లోతో కనిపిస్తూ ఫోన్ వెనుక భాగం ఎక్కడా గ్యాప్స్ లేకుండా చాలా నీట్‌గా, అందంగా కనిపిస్తుందన్నారు.

# విజయవాడలో ఘనంగా క్రైస్తవ నాయకుల సమ్మేళనం..

### క్రైస్తవుల హక్కుల పరిరక్షణే లక్ష్యం : డాక్టర్ కోలా ప్రసాద్






**విజయవాడ మేజర్ న్యూస్ :** నగరంలోని గుణదలలో ఉన్న మెట్రోపాలిటన్ చర్చిలో డాక్టర్ దండల ఆధ్వర్యంలో గ్రేటర్ విజయవాడ పాస్టర్స్, క్రైస్తవ నాయకుల ప్రత్యేక సమ్మేళనం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 'యునైటెడ్ క్రిస్టియన్ ప్రొటెక్షన్ ఇండియా కౌన్సిల్' వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైన కోలా ప్రసాద్ మాట్లాడుతూ, భారతదేశ అభివృద్ధిలో క్రైస్తవ మతం పోషించిన పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు స్థాపించి సామాన్యులకు నాణ్యమైన విద్యను అందించడం, మారుమూల ప్రాంతాల్లో సైతం ఆసుపత్రులు నిర్మించి లక్షలాది మందికి ప్రాణదానం చేయడం, సమాజంలోని అంటరానితనం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడి, ప్రజల్లో చైతన్యం నింపి ఆధునిక నాగరికతకు పునాదులు వేయడం జరిగిందన్నారు. అలాగే క్రైస్తవులపైన, క్రైస్తవ సంస్థలపై జరుగుతున్న దాడుల పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. క్రైస్తవులను, వారి సంస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్న వారు ఇప్పటికైనా హింసను వీడాలని పేర్కొన్నారు. క్రైస్తవులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వాలు ఎందుకు మౌనం వహిస్తున్నాయో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఎన్నో హామీలు ఇచ్చే రాజకీయ నాయకులు, గెలిచిన తర్వాత క్రైస్తవుల రక్షణను విస్మరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాము అదనంగా ఏమీ కోరడం లేదని భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను మాత్రమే అడుగుతున్నాం అన్నారు. దేశ ప్రగతికి పాటుపడుతున్న క్రైస్తవులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సమ్మేళనంలో పాల్గొన్న క్రైస్తవ నాయకులందరూ డాక్టర్ కోలా ప్రసాద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలని అందరూ ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ విజయవాడలోని ప్రముఖ దైవజనులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కొనసాగుతున్న స్వర్గీయ మండలి శత జయంతి వేడుకలు



**అవనిగడ్డ,, మేజర్ న్యూస్ :** దివిసీమ గాంధీ, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం స్థానిక వంతెన సెంటరులో స్వర్గీయ మండలి విగ్రహానికి ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్, శత జయంతి కమిటీ ప్రతినిధులు, గాంధీ క్షేత్రం సభ్యులు, మండలి అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావుఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, కోడూరు మండల జనసేన నాయకులు రెడ్రౌతు కృష్ణబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, సొసైటీ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, కూటమి నాయకులు బండే రాఘవ, మురాద్, హరిబాబు, బడే సుబ్బారావు, మండలి రామ్మోహనరావు, మెగావత్ గోపి, గుగ్గిలం శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు..



## ప్రతిఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందాల్సిందే

## క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో ప్రజలు సమస్యను తనకు నేరుగా తెలియజేయొచ్చు

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా, జనవరి 21, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పటిష్టమైన ప్రణాళికతో అనేక సంక్షేమ పథకాలు, ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేస్తోందని, ఈ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుతో ప్రతి పౌరుడికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. బుధవారం నగరంలోని గిరిపురం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)ను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి, విధులకు సకాలంలో హాజరవ్వాలని ఆదేశించారు. అనంతరం ఓపీ సేవల నిర్వహణ, రోగులకు అందుతున్న వైద్య పరీక్షలు, కన్సల్టేషన్ రూమ్‌ల పనితీరు, టెలీ క్లినిక్ సేవల అమలు తీరును సమీక్షించారు. లేబొరేటరీ విభాగంలో జరుగుతున్న పరీక్షలు, నివేదికల జారీ విధానం, అవసరమైన పరికరాల అందుబాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ విభాగాన్ని తనిఖీ చేసి, మందుల నిల్వలు, ఉచితంగా అందిస్తున్న ఔషధాల పంపిణీ, రోగులకు సరైన సమాచారం అందిస్తున్నారా అనే అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. అదేవిధంగా జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలు తీరును పరిశీలించి, చిన్నారులు, గర్భిణులు తప్పనిసరిగా టీకాలు పొందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన సమాచార పట్టికలు, అవగాహన పోస్టర్లను, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఏబీహెచ్‌ఏ) ప్రయోజనాల సమాచారాన్ని సక్రమంగా ప్రదర్శించాలన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలపై నమ్మకం పెంచుకునేలా సేవలు అందించాలని, శుభ్రత, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవలే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.

**సమస్య ఉంటే కలెక్టర్‌కు నేరుగా తెలియజేయండి**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై అభిప్రాయాలు, లేదా సమస్య ఉంటే ఆయా ఆసుపత్రుల్లో ప్రదర్శించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి (88855 92974) ప్రజలు నేరుగా తెలియజేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆసుపత్రుల్లో అందించే సేవలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. సమర్థవంతమైన మానవ వనరులు, నిధులు వెచ్చిస్తూ ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# ఫోటోగ్రాఫర్ నాగార్జునకు సత్కారం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఫోటోగ్రఫీ రంగంలో మారుతున్న టెక్నాలజీని ఫోటోగ్రాఫర్లందరూ అందిపుచ్చుకోవాలని మచిలీపట్నం వేద డిజిటల్స్ అధినేత మోపర్తి ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ ఫంక్షన్ హాల్ లో అజంతా శ్రీను అధ్యక్షతన దివి ఫోటోగ్రాఫర్స్ ఆత్మీయ సమావేశం జరిగింది ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఫొటోగ్రాఫర్లు ఎప్పటికప్పుడు టెక్నాలజీ అప్డేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని కెమెరాల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పోటీపడి ధరలు తగ్గించుకోవడం వలన నష్టపోకూడదని సూచించారు. ఈ సందర్భంగా వేద డిజిటల్స్ నిర్వహించిన సంక్రాంతి లక్కీ డ్రా లో రూ. 1.70 వేల ఖరీదైన కెమెరాను దక్కించుకున్న అవనిగడ్డ దుర్గా స్టూడియో వడుగు నాగార్జునను ఘనంగా సత్కరించి అభినందించారు. తొలుత కెమెరా సృష్టికర్త డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాగార్జునకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా వేద డిజిటల్స్ ప్రసాద్ ను దివి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వారు శాలువాతో సత్కరించారు. సీనియర్ ఫోటోగ్రాఫర్లు చన్నగిరి లతా మోహన్, పావులూరు శంకర్రావు, వీనస్ స్టూడియో రాజారావు, రత్నానంద్ తదితరులు తమ అనుభవాలను కొత్త తరం ఫోటోగ్రాఫర్లతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్లందరూ పాల్గొన్నారు.

# గణతంత్ర స్ఫూర్తితో వేడుకలకు సిద్ధంకండి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎన్‌టీఆర్ జిల్లాస్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలను గణతంత్ర స్ఫూర్తికి అనుగుణంగా ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఈ నెల 26న విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ప్రపథంగా ఎన్‌టీఆర్ జిల్లాస్థాయి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగనున్న నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ... జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వేడుకలకు పటిష్టమైన, విస్తృత ఏర్పాట్లు చేయాలని.. ఏడాది కాలంలో ప్రగతి పథాన్ని, సాధించిన విజయాలకు అద్దం పట్టేలా ప్రజలను చైతన్యవంతులను చేసేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలు, మహిళా సాధికారత, వ్యవసాయ, అనుబంధ రంగాల్లో సాంకేతికత, పారిశ్రామిక ప్రగతి, వన్ ఫ్యామిలీ-వన్ ఆంత్రప్రెన్యూర్.. ఇలా వివిధ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు సంబంధించి శకటాల ప్రదర్శన నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. వేదిక ఏర్పాట్లు, పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, భద్రతా చర్యలు, ప్రజలకు సౌకర్యాలు కల్పించడం వంటి



అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజల్లో దేశభక్తి, ఐక్యత భావనను పెంపొందించేలా, ప్రజలను జాగృతం చేసి అభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉండాలన్నారు. జిల్లాస్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొననున్న దృష్ట్యా పటిష్టమైన బందో బస్తుతో పాటు సీటింగ్, ఇతర అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, కవాతు నిర్వహణ తదితరాలపై దృష్టిపెట్టాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, రెవెన్యూ, పోలీస్, విద్య, గృహ నిర్మాణం, డీఆర్‌డీఏ, వ్యవసాయం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విజ్ఞాన కేంద్రాలు సమాజ అభివృద్ధికి తోడ్పాడతాయి



**వత్సవాయి జనవరి 21 మేజర్ న్యూస్:** వత్సవాయి మండల కేంద్రంలో బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రంకి వంద కుర్చీలను విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా చిట్టూరి జనార్ధన్ మాట్లాడుతూ వత్సవాయి మండలంలో ఇటువంటి విజ్ఞాన్ కేంద్రం కట్టడం ఎంత ఆనందంగా ఉందని ఈ విజ్ఞాన కేంద్రం అందరికీ ఉపయోగపడుతుందని అందరూ ఉపయోగించుకోవాలని గతంలో డివిస్సీ అవగాహన సదస్సు కూడా నిర్వహించారాని భవిష్యత్తులో మరెన్నో మంచి కార్యక్రమాలు కూడా నిర్వహించాలని నా వంతుగా విజ్ఞాన కేంద్రానికి సహకారం అందిస్తున్నారని తెలియజేశారు. విజ్ఞాన కేంద్రానికి సహకారం అందించిన చిట్టూరి జనార్ధన్ ట్రస్ట్ కమిటీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీ చైర్మన్ సిహెచ్ హనుమంతరావు, విజ్ఞాన్ కేంద్రం నిర్వహణ బాధ్యులు కొంగర వెంకటేశ్వర్లు ట్రస్ట్ కమిటీ మెంబర్ బి.రాము తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ అప్పిలెట్ ట్రిబ్యునల్ బెంచ్ కార్యకలాపాలు ప్రారంభం



**విజయవాడ, మేజర్ న్యూస్:** వస్తు సేవల పన్ను వివాదాల పరిష్కారానికి విజయవాడలో జిఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ (జిస్టాట్) ప్రారంభమైంది. దీనిని జిస్టాట్ జ్యుడీషియల్ సభ్యులు భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి బుధవారం బృందావన్ కాలనీలో లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జిస్టాట్ కార్యాలయంలో ఉన్నతాధికారుల సమక్షంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భాస్కరరెడ్డి వేమిరెడ్డి మాట్లాడుతూ.. జిస్టాట్ బెంచ్ తాత్కాలికంగా విజయవాడ నుండి పనిచేస్తుందన్నారు. వస్తు సేవల పన్ను వివాదాల పరిష్కారానికి సంబంధించి భారతదేశంలో అత్యున్నత అప్పీలేట్ సంస్థ యైనటువంటి జిస్టాట్, జిఎస్టి అధికారులు జారీ చేసిన ఆదేశాలపై అప్పీల్ చేసుకోవడానికి పన్ను చెల్లింపుదారులకు ఇది ఒక సమర్థవంతమైన వేదికగా నిలుస్తుందన్నారు. ఈ ట్రిబ్యునల్ చట్టం యొక్క ఏకరీతి అమలును, సత్వర న్యాయాన్ని నిర్ధారిస్తుందన్నారు. అప్పీళ్ల దాఖలు, పత్రాల సమర్పణ, కేసుల ట్రాకింగ్ కోసం దీని పోర్టల్‌లో ఆన్‌లైన్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్, ఐ.ఆర్.ఎస్ అధికారి సుజిత్ మల్లిక్ మాట్లాడుతూ.. సివిల్ కోర్టు తరహాలోనే పనిచేసే జిస్టాట్ కు.. కేసులను ధృవీకరించే, సవరించే, రద్దు చేసే లేదా రిమాండ్ చేసే అధికారాలు ఉన్నాయన్నారు.ఇది అసెస్‌మెంట్, జరిమానాలు, రీఫండ్‌లు వంటి అనేక అంశాలకు సంబంధించిన కేసులను విచారిస్తుందన్నారు. తద్వారా హైకోర్టుపై భారాన్ని తగ్గించవచ్చునన్నారు. వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం, దేశంలో పన్ను నిబంధనల అమలును ప్రోత్సహించడంలో జిస్టాట్ ఏర్పాటు ఒక ముఖ్యమైన ఘట్టమని స్పష్టం చేసారు. జిస్టాట్ విజయవాడలో ఏర్పాటుకు భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి కీలక పాత్ర వహించారని తెలిపారు. జిఎస్టి అడిషనల్ కమిషనర్ బి.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.. ఎ.పి లో పన్ను వివాదాలకు ఇప్పటి వరకు ట్రిబ్యునల్ బెంచ్ లేదనన్నారు. అంతకముందు హైదరాబాద్ లో ఉన్న బెంచ్ రెండు తెలుగు రాష్ట్రాలకు సేవలందించిందని తెలిపారు. ఇప్పుడు ఎ.పి లో ఏర్పాటు శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి జాయింట్ కమిషనర్ దేవ్ కుమార్ రిజ్వాని, అసిస్టెంట్ కమిషనర్ టి.నాగేశ్వరరావు, సూపరింటెండెంట్లు ఆర్.పి.పి.కుమార్, నవీన్ రాజు, చలం, రాష్ట్ర జిఎస్టి అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ డైరెక్టర్‌గా మేకల దాసు ప్రమాణ స్వీకారం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ కమిషన్ చాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ డైరెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ప్రస్తుతం ఎస్సీ కమిషన్ సభ్యులైన శ్రీ మేకల దాసు ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ పార్లమెంటరీ ఎస్సీ సెల్ నాయకులు మలమంటి ఏలియా బాబు, పీఏసీఎస్ డైరెక్టర్ కొండల కృష్ణ, చైర్మన్ బాలమర్తి వెంకటరత్నం, బూత్ కన్వీనర్ మల్లాది దుర్గ, కోట కృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు వెంకటరత్నం, బుడుపుల మల్లయ్య తదితరులు హాజరై మేకల దాసుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# 52వ శాఖను ప్రారంభించిన కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్





**విజయవాడ మేజర్ న్యూస్ :** కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ విజయవాడలోని వన్‌టౌన్ హిందూ హై స్కూల్ ప్రాంతంలో తన 52వ శాఖను ప్రారంభించింది. బ్యాంక్ చైర్మన్ ఎ ఎన్ అప్పయ్య, మేనేజింగ్ డైరెక్టర్ బి. వేణుగోపాల రెడ్డి, బ్యాంక్ డైరెక్టర్ నటరాజ్, రీజనల్ మేనేజర్ టి. రామకృష్ణ, బ్రాంచ్ మేనేజర్ ఏవిఎన్ కృష్ణప్రసాద్ శాస్త్రోక్తంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ అప్పయ్య మాట్లాడుతూ, ప్రస్తుతం 52 శాఖలతో కొనసాగుతున్న తమ బ్యాంక్ నెట్‌వర్క్‌ను ఈ ఏడాది చివరి నాటికి 55కు, వచ్చే ఏడాది నాటికి మరో 15 కొత్త శాఖలతో విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ముఖ్యంగా ఆర్‌బీఐ అనుమతితో ప్రకాశం, విజయనగరం తెలంగాణలోని ఖమ్మం జిల్లాలకు కూడా తమ సేవలను విస్తరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో ఆంధ్రులకు ఆంధ్రాబ్యాంక్ అని ఆ లోటుని తమ బ్యాంకు తీరుస్తుందని పేర్కొన్నారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ బి. వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ, తమ బ్యాంక్ సాధారణ పనివేళల కంటే అదనంగా సాయంత్రం 6 గంటల వరకు సేవలందిస్తూ వినియోగదారులకు చేరువవుతోందని వివరించారు. రైతులకు గిడ్డంగుల రశీదులపై రుణాలు, సామాన్యులకు వివాహ, గృహ రుణాలు వంటి వినూత్న పథకాలను ప్రవేశపెట్టామని, త్వరలోనే ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలను కూడా అందుబాటులోకి తెస్తామని ఆయన హామీ ఇచ్చారు. సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా స్వచ్ఛంద సంస్థలకు అవసరమైన వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ షేర్ హోల్డర్ ఎండూరి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ, 1999లో కేవలం మూడు శాఖలతో ప్రారంభమైన తమ ప్రయాణం నేడు 52 శాఖలకు చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ బ్యాంకులకు ఏమాత్రం తీసిపోని విధంగా అత్యాధునిక ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నామని, వ్యాపారస్తులు, సాధారణ ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకొని వృద్ధి చెందాలని ఆయన కోరారు. అనంతరం ఎస్ కే సి వి చిల్డ్రన్ ట్రస్ట్ అనాథ బాలికలకు స్కూల్ బ్యాగ్స్, బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ నటరాజ్, నలంద విద్యా సంస్థల ఛైర్మన్ ఎ. విజయ బాబు, బ్యాంక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ హేమంత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే స్వచ్ఛతను అలవర్చుకోవాలి



చల్లపల్లి మేజర్ న్యూస్ : విద్యార్థి దశనుండే పిల్లల స్వచ్ఛతను అలవర్చుకో వాలని స్వచ్ఛ సుందర చల్లపల్లి రథసారధి డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్ పేర్కొ న్నారు. స్థానిక విజయ క్రాంతి డిగ్రీ కాలేజీ నందు స్వచ్ఛ సుందర చల్లపల్లి రథసారధి, కృష్ణ జిల్లా రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు అయిన డా. డి. ఆర్. కె. ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం పై అవగాహన కల్పించారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు సాధించిన విజయాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివ రామ ప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు కూడా స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమంలో పాలుపంచుకొని గ్రామాలు పరిశుభ్రంగా ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివ రామ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇది కీలక సమయం.. అలసత్వం వద్దు..







**విజయవాడ, మేజర్ న్యూస్ :** రానున్న నెల రోజులు విద్యార్థులకు అత్యంత కీలకమైన సమయమని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని పరీక్షలను ధైర్యంగా ఎదురుకునేలా విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు చర్యలు తీసుకోవాలని పరీక్ష ఫలితాలలో పూర్తి స్థాయి లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులు పెట్టుకున్న సమ్మకాన్ని రెట్టింపు చేసేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని, జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ సూచించారు. విద్య సంవత్సరం ముగిసి పరీక్షలు నిర్వహించే సమయం మొదలవుతున్న నేపథ్యంలో పాఠశాలలో తనిఖీలలో భాగంగా జిల్లా. కలెక్టర్ డా. జి. లక్ష్మీశ బుధవారం నగరంలోని సివిఆర్ హై స్కూల్ను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల విద్యా భోదనను పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ విద్యార్థుల మేధా శక్తిని పరిశీలించి పలు ప్రశ్నలు వేశారు. గణితం, సోషల్ స్టడీస్కు సంబంధించి అడిగిన ప్రశ్నలకు విద్యార్థుల నుండి వచ్చిన సమాదానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ఏ విషయాన్ని చదువుతున్నా 360 డిగ్రీ కోణంతో అధ్యయనం చేయాలని.. అప్పుడే నేర్చుకున్న విషయాలు ఇప్పటి పరీక్షలకే కాకుండా జీవితాంతం ఉపయోగపడతాయని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎందరో తమ మేధస్సుతో, నిత్యం నేర్చుకోవాలనే తపనతో ప్రశ్నిస్తూ, నేర్చుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదిగారని అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి, ఇష్టపడి చదువుకోవాలని సూచించారు. పరీక్షలు సమీపిస్తున్న కీలక సమయంలో ఉపాధ్యాయులు సెలవులు వినియోగించవద్దన్నారు. ఉపాధ్యాయులు ఆత్మపరిశీలన, నిబద్ధతతో విద్యార్థులపై దృష్టిపెట్టి పరీక్షలకు సన్నద్ధం చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. తద్వారా ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యార్థుల తల్లిదండ్రులలో గౌరవం పొంది పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన వారవుతారన్నారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని రెట్టింపు చేసేలా ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది పదవ తరగతి పరీక్షలేనన్నారు. పదవ తరగతి పరీక్ష పాస్ అయితే ఉన్నత చదువులు చదివేందుకు దోహదపడుతుందన్నారు.

ఈ విషయాన్ని గుర్తించి ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి వారికి అర్థమయ్యే రీతిలో బోధించి పరీక్షలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే పద్ధతి, ప్రశ్నకు సంబంధించి జవాబు వ్రాసే విధానం వంటి విషయాలను విద్యార్థులకు సూచించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో పాటు మిగిలిన తరగతుల విద్యార్థులపై కూడా అంతే శ్రద్ధ కనపరచాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కలెక్టర్ లక్ష్మీశ ప్రధానోపాధ్యాయునికి సూచించారు. ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.







## డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్, ఎస్పీ, జేసీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా మచిలీపట్నం శివారు ప్రాంతం హర్ష కాలేజ్ సమీపంలో విరామం సమయంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## డిప్యూటీ సిఎంకి స్వాగతం పలికిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కి మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, వివిధ రాజకీయ ప్రతినిధులు, కూటమి నాయకులు స్వాగతం పలికారు.

## జడ్పీచైర్మన్ ఉప్పల హారిక చేతుల మీదుగా 7గురికి సీనియర్ అసిస్టెంట్లకు ప్రమోషన్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పల హారిక జిల్లా పరిషత్ కార్యాలయాల్లో పని చేయుచున్న 7గురికి సీనియర్ అసిస్టెంట్లకు ప్రమోషన్ కల్పించి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా ప్రమోషన్ ఉత్తర్వులు అందజేయడం జరిగింది. సురేష్ కుమార్ పమిడిముక్కల మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ వారికి మొవ్వ మండలం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతి ఇవ్వడం జరిగింది. జగదీష్ కుమార్ పి ఐ యు డివిజన్ విజయవాడ వారికి కంచికచర్ల మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా పదోన్నతి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దమయంతి గన్నవరం మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ వారికి చాట్రాయి మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతి ఇవ్వడం జరిగింది. కృష్ణబాబు డివిజన్ మచిలీపట్నం వారికి కృత్తివెన్ను మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతి ఇవ్వడం జరిగింది. సునీత పిఐయు డివిజన్ విజయవాడ సీనియర్ అసిస్టెంట్ వారికి జిల్లా పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతి ఇవ్వడం జరిగింది. దుర్గా మల్లేశ్వరి సీనియర్ అసిస్టెంట్ కంచికచర్ల మండలం వారికి వీరులపాడు మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతి ఇవ్వడం జరిగింది. సాయి గోపాల్ జిల్లా పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వారికి గన్నవరం మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కన్నమ నాయుడు ఉపముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆనంద్ కుమార్ పరిపాలనాధికారి తేజస్వి, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999